క్లుప్తంగా

కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా భాగయ్య



కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన మద్దెల భాగయ్యను నియమించారు. శుక్రవారం నియమాక పత్రాన్ని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా స్వామి



దోమకొండ: మండల కేంద్రానికి చెందిన అబ్బబోయిన స్వామి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ తనకు శుక్రవారం నియామకపత్రం అందజేసినట్లు స్వామి తెలిపారు. గతంలో స్వామి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా, జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు. ముదిరాజ్‌ల ఐక్యత కోసం కృషి చేస్తానని స్వామి పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ తనిఖీ

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మిర్జాపూర్ గ్రామ పంచాయతీని ఎంపీవో రాము ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలన చేశారు. గ్రామంలో జరుగుతున్న బిల్లుల వసూళ్లు, 15వ వార్షిక నిధులు వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి రవిని ఆదేశించారు.

మండల సమాఖ్య కార్యాలయం..

రాజంపేట: మండల సమాఖ్య కార్యాలయాన్ని శుక్రవాం డీపీఎం సురేశ్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అభయాస్తం లబ్ధిదారులు, పెండింగ్ ఉన్నవారి బ్యాంకు ఖాతాలు, నామినీ బ్యాంకు ఖాతా వివరాలను ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, అకౌంటెంట్ ప్రశాంతి పాల్గొన్నారు.

వినికిడి యంత్రం అందజేత



భిక్కనూరు: రామేశ్వర్‌పల్లికి చెందిన గౌడ రాజమౌళి అనే దివ్యాంగుడికి వినికిడి యంత్రాన్ని ఎంపీపీ గాలిరెడ్డి శుక్రవారం అందజేశారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సూచన మేరకు ఈ పరికారాన్ని అందజేసినట్టు ఎంపీపీ తెలిపారు. సర్పంచ్ తుంకి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిరాక్స్ యంత్రం వితరణ



మాచారెడ్డి: లచ్చపేట ప్రాథమిక పాఠశాలకు ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు రూ.57వేల విలువచేసే జిరాక్స్ యంత్రంతో పాటు ప్రింటర్, స్కానర్‌లను శుక్రవారం వితరణ చేశారు. సర్పంచ్ జగతి, ఎంపీటీసీ పూస శ్రీనివాస్‌ల సమక్షంలో వీటిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ జయరామ శర్మ, వీడీసీ చైర్మన్ దేవేందర్, ప్రధానోపాధ్యాయుడు ఏసురత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



భిక్కనూరు: రామేశ్వర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారం రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గౌడ లక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నేతల ద్వారా లక్ష్మి కుటుంబీకులకు పంపించారు. ఎంపీపీ గాలిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రిగోపాల్, విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య, సర్పంచ్ పోతిరెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యులు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు హరికిషన్‌రావు 71 మందికి పరీక్షలు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, లయన్స్ క్లబ్ సభ్యులు కాశిరెడ్డి, శేఖర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయండి



నస్రుల్లాబాద్ తహసీల్దార్‌కు..



జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు



నాగిరెడ్డిపేట తహసీల్దార్‌కు..

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం అమల్లోకి 1, సెప్టెంబర్ 2004లో వచ్చిందని, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగుల భవిష్యత్తుకు రక్షణ కల్పించాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. –సాక్షి నెట్‌వర్క్



భిక్కనూరు తహసీల్దార్‌కు..



పిట్లం తహసీల్దార్‌కు..



లింగంపేట తహసీల్దార్‌కు..



నిజాంసాగర్ తహసీల్దార్‌కు ..



బిచ్కుందలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



బాన్సువాడ ఇరిగేషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు



రామారెడ్డిలో నల్లబ్యాడ్జీలతో నిరసన

హైలెవల్ వంతెనకు రూ.3.5 కోట్లు మంజూరు

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలం సోమూర్ చౌరస్తా, అంతాపూర్ శివారులో ఉన్న వాగుపైన హైలెవెల్ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3.5 కోట్లు మంజూరు చేసిందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. జుక్కల్–మద్నూర్ మండలాలకు వెళ్లే ప్రధాన మార్గంలో లోలెవెల్ వంతెన శిథిలావస్థకు చేరుకుందన్నారు. వంతెన నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.3.5 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదలైందన్నారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బాన్సువాడ రూరల్: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపేట్ గ్రామ సర్పంచ్ మాలెపు నారాయణరెడ్డి కోరారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం చిన్నారుల బరువు, ఎత్తు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. శారీరకంగా బలహీనంగా ఉన్న చిన్నారులకు అదనపు పోషకాహారం అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు.

‘ఓటరు నమోదు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు’

దోమకొండ: ఓటరు నమోదు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు అని కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో దోమకొండ, బీబీపేట, భిక్కనూరు మండలాలకు చెందిన బీఎల్‌వోలకు ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. కొత్తగా ఓటరు నమోదు కోసం శని, ఆదివారాల్లో ఇంటింటికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 18 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకునేలా చూసే బాధ్యత బీఎల్‌వోలపై ఉందన్నారు. ఓటరు నమోదుతో పాటు ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. చనిపోయిన వారిని గుర్తించి వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. అనంతరం బీఎల్‌వోలకు ప్రభుత్వం పంపిణీ చేసిన కిట్లను అందజేశారు. దోమకొండ తహసీల్దార్ సంజయ్‌రావ్, భిక్కనూరు తహసీల్దార్ శివప్రసాద్, బీబీపేట తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కౌషిక్‌రెడ్డి, ఆర్ఐ మహేందర్ పాల్గొన్నారు.

క్యాంపెయిన్ డేను సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట: శనివారం(నేడు), ఆదివారం ఓటు నమోదు కోసం చేపట్టే స్పెషల్ క్యాంపెయిన్ డే ను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ అనిల్ కుమార్ సూచించారు. ప్రతి గ్రామంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు.



మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

బీఎల్‌వోలకు అవగాహన సదస్సు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో శుక్రవారం మండలస్థాయి బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. ఈ నెల 2, 3 తేదీల్లో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, వివిధ గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేటలోని ప్రైవేట్ ఆస్పత్రితోపాటు ప్రైవేట్ స్కూల్లో అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలిచ్చారు. ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఎల్లారెడ్డి అగ్నిమాపక కేంద్రం అధికారి కిష్టయ్య, సిబ్బంది మదన్, సంతోష్, శ్రీకాంత్, కాశయ్య, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. మెల్లకుంటతండా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు రాయాలని పంచాయతీ కార్యదర్శి సవాయిసింగ్‌కు ఆయన సూచించారు. గ్రామ సర్పంచ్ కేస్లీ భాయ్ ఉన్నారు.

దివ్యాంగుల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి

బాన్సువాడ : దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడలో నిర్వహించిన దివ్యాంగుల జిల్లా సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. దివ్యాంగుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ జనాభాలో 12.2 శాతం మంది దివ్యాంగులు ఉన్నారని, వీరి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఫిజియోథెరపి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. సదస్సులో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బస్వరాజ్, జిల్లా అధ్యక్షులు గంగాధర్‌చారి, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అడివయ్య

దళిత బంధులో అవకతవకలు



బీబీపేట: దళిత బంధు పథకంలో బీఆర్ఎస్ నాయకుల తీరు వల్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని నిరసిస్తూ జనగామలో దళితులు గ్రామ పంచాయతీ వద్ద ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఎలా పేర్లు ఎంపిక చేశారని సర్పంచ్ రాజును నిలదీశారు. అంతే కాకుండా బీఆర్ఎస్ నాయకులు వారి పేర్లు మాత్రమే రాసి పంపించారని, అసలైన లబ్ధిదారులకు దళిత బంధు కేటాయించడం లేదని వారు ఆరోపించారు.

మేనూర్ పశువైద్యాధికారిగా సంతోష్

మద్నూర్(జుక్కల్): మండలంలోని మేనూర్‌లోని ప్రైమరీ వెటర్నరీ సెంటర్ పశువైద్య అధికారిగా సంతోష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇక్కడ పని చేసిన వైద్యుడు బండివార్ విజయ్, బీర్కూర్ మండలంలోని రైతునగర్ పశువైద్యశాలకు డిప్యూటేషన్‌పై వెళ్లగా.. పిట్లం వెటర్నరీ వైద్యుడు సంతోష్‌ను మేనూర్‌కు ఇన్‌చార్జిగా నియమించారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



రాజంపేట: భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

రాజంపేట: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నూతన తరగతి గదుల నిర్మాణానికి సర్పంచ్ ఆముద సౌమ్య భూమి పూజ చేశారు. మంజూరైన నిధులతో 3 తరగతి గదుల నిర్మాణంతో పాటు విద్యుత్, నీటి సౌకర్యం, డైనింగ్ హాల్, మౌలిక వసతుల పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్, మండల రైతు బంధు అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు హైమద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యపల్లిలో జీపీ భవనానికి..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మల్లయ్యపల్లి గ్రామంలో నూతన జీపీ భవన నిర్మాణానికి సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య శుక్రవారం భూమి పూజ చేశారు. భవనాన్ని నాణ్యతగా నిర్మించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు.

వడ్డెర సంఘ భవన నిర్మాణానికి ..

మాచారెడ్డి: మండలంలోని ఎల్లంపేటలో రాజరాజేశ్వర వడ్డెర సంఘం భవన నిర్మాణానికి ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు శుక్రవారం భూమిపూజ చేశారు. రూ.పది లక్షల విలువ చేసే తన సొంత స్థలాన్ని ఆయన వడ్డెర సంఘానికి ఇచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి తక్షణమే రూ.3 లక్షల ప్రభుత్వ నిధులను కూడా మంజూరు చేయించారు. నర్సింగ్‌రావును ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ నర్సింగ రావు

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు. చలో గజ్వేల్ పిలుపు నేపథ్యంలో కామారెడ్డి బీజేపీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డితో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. పలువురు కార్యకర్తలు, నాయకులను నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. వెంకటరమణారెడ్డితో పాటు కొందరిని బిచ్కుంద పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. కొందరిని రాజంపేట, బీబీపేట పోలీస్‌స్టేషన్లలో ఉంచారు. – నిజాంసాగర్/రాజంపేట/బీబీపేట



రాజంపేట పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు



బీబీపేటలో..

ఆధ్యాత్మికం

- **శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు**



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు శబరిమాత ప్రతిమ, దివ్య సమాధిని అందంగా అలంకరించారు. అనంతరం పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు తరలి వచ్చి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

- **విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు**

దోమకొండ: మండల కేంద్రం శివారులోని ఆముదాలపల్లె అంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు రెండో రోజు కొనసాగాయి. వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కొండల్‌రెడ్డి, నర్సింలు, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

- **ఘనంగా కుంకుమ పూజలు**

భిక్కనూరు: మండల కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో కుంకుమపూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి ఒడి బియ్యం సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణమాస శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో..



కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్ శివారులో కొలువుదీరిన సరస్వతీ మాత ఆలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలాల సిద్ధాగౌడ్, రోండ్ల నారాయణరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సమాచారం..

- **రేపు బాలాజీ జెండా రాక**

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రానికి ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి బాలాజీ జెండా రానున్నట్లు జెండా బాలాజీ కమిటీ సభ్యుడు డాక్టర్ రమణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా బాలాజీ జెండా మద్నూర్‌లో 11 రోజుల పాటు కొలువుదీరనున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక గాంధీ చౌక్‌లో ఆదివారం బాలాజీ జెండా ప్రతిష్ఠాపించి పూజలు నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

- **ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక**

కామారెడ్డి టౌన్: ఈ నెల 3న జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పెంట అంజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దానయ్యలు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, ప్రాథమిక సభ్యులు జిల్లా కమిటీ ఎన్నిక కోసం ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి హాజరుకావాలని కోరారు.

సంక్షిప్తం

నగరేశ్వరాలయంలో నీటి ట్యాంక్ ప్రారంభం

భిక్కనూరు: మండల కేంద్రంలోని అతి పురాతన నగరేశ్వరాలయంలో వ్యాపారి శెనిశెట్టి శ్రీనివాస్ రూ.30 వేలు వెచ్చించి నీటి ట్యాంక్‌ను నిర్మించారు. శుక్రవారం ఈ నీటి ట్యాంక్‌ను ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం నీటి ట్యాంక్‌ను నిర్మించిన దాత శెనిశెట్టి శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణా ప్రధానకార్యదర్శి గంగెళ్లి మధుసూధన్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మద్దతు తెలపకపోవడం సిగ్గుచేటు

కామారెడ్డి రూరల్: తాము చేస్తున్న నిరాహార దీక్షలకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దతు తెలపకపోవడం శోచనీయమని పార్ట్‌టైం స్వీపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌లను నేరవేర్చాలని కోరుతూ కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం వద్ద పార్ట్‌టైం స్వీపర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 68వ రోజుకు చేరుకున్నాయి. పార్ట్‌టైం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే స్పందించి స్వీపర్ల ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేసి కనీస వేతనం రూ.27 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్పీకర్‌కు సంపూర్ణ మద్దతు తీర్మానాలు

బాన్సువాడ/బాన్సువాడ రూరల్: అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డినే మళ్లీ ఎమ్మెల్యే గెలిపిస్తామని చెబుతూ కోనాపూర్, జక్కల్‌దానితాండ వాసులు గ్రామాల్లో చేసిన మద్దతు తీర్మానాల పత్రాలను శుక్రవారం బాన్సువాడలో స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మా గ్రామాలను రూ.కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత స్పీకర్‌కే దక్కుతుందని అన్నారు. తాము ఆయన వెంటే ఉంటామన్నారు.

బీజేపీతో కేసీఆర్ చీకటి ఒప్పందం



బాన్సువాడ: లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న ఎమ్మెల్సీ కవితను తప్పించడానికి సీఎం కేసీఆర్ కేంద్రంలోని బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మొహ్మద్ అబ్దుల్ ఖాలేక్ ఆరోపించారు. శుక్రవారం బాన్సువాడలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు.సీఎం కేసీఆర్ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారంటే ఆయన ఓటమిని అంగీకరించినట్లేనని ఎద్దేవా చేశారు. మైనార్టీ నాయకుడు షబ్బీర్ అలీని అణగదొక్కాలని చూడటం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు ఉద్దర హన్మాండ్లు, అలీబిన్ అబ్దుల్లా పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమ నాయకుడికి సన్మానం

భిక్కనూరు: తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్‌క్యాంపస్‌లో డాక్టరేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమ నాయకుడు పీబీ సత్యంను శుక్రవారం ఘనంగా సన్మానించారు. సత్యం, ప్రొఫెసర్ విజయ్‌కుమార్ శర్మ మార్గదర్శనంలో ‘తెలంగాణ రాష్ట్రంలో సామాజిక కార్యకర్తల ఉద్యోగ ఆవశ్యకత’పై పరిశోధన చేసి శుక్రవారం క్యాంపస్‌లో వైవాను పూర్తి చేశారు. త్వరలోనే డాక్టరేట్ పట్టాను అందుకోనున్న సత్యంను ఈ సందర్భంగా సత్కరించారు. సంతోష్ గౌడ్, వంగ రాహుల్ కుమార్, పిట్ట సరిత, రమాదేవి పాల్గొన్నారు.